
ఎంపికైన విద్యార్థులతో కోచ్ హుస్సేన్

## జాతీయ స్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఏటూరునాగారం, డిసెంబర్ 13 : ఢిల్లీలో ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే 67వ జాతీయస్థాయి రాష్ట్ర స్థాయి కరాటే స్కూల్ గేమ్స్‌లో మండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, కోచ్‌లు ఎండీ అబ్బు, హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో ఎంపిక పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. కాగా, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన వసంత విశాల్, కమలాపురంలోని ఆర్ఎంసీ పాఠశాలకు చెందిన గూడూరి హర్షవర్దన్ ఈ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించడంతో పాటు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే కందుకూరి శ్రీహరిణి, బీ అన్వేష్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు.

# వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

- **అత్యవసర మందులు నిల్వ ఉండేలా చూసుకోవాలి**
- **ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తాడ్వాయి, డిసెంబర్ 13 : వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండలంలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీలోని గదులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, సత్వర సేవలను అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్‌ను తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లలో ప్రత్యేక వ్యాధులపై వైద్యాధికారి గౌతమ్‌ను అడిగితెలుసుకున్నారు. అత్యవసర కేసుల రిఫర్ చేపు విధానాన్ని తెలుసుకున్న కలెక్టర్ మందుల నిల్వ గదిని సందర్శించి అత్యవసర మందులను స్టోర్స్ నుంచి తీసుకువచ్చి నిల్వ చేసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాలు, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఆస్పత్రికి ప్రహారీ అవసరం ఉందని వైద్యాధికారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఎస్టిమేషన్ రూపొందించి ప్రపోజల్స్ పంపించాలని ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్‌ను ఆదేశించారు. ఆమెవెంట డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య, తహసీల్దార్ తోట రవీందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీల్ ఉన్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

## అప్రోచ్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలి

**ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ఏటూరునాగారం, డిసెంబర్ 13 : మండలంలోని రామన్నగూడెం-రాంనగర్ జీడివాగు బ్రిడ్జి వద్ద చేపడుతున్న అప్రోచ్ రోడ్డు, ప్రొటక్షన్ వాల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది రూ.6.30 కోట్లతో పనులు చేపట్టగా బుధవారం ఆమె పరిశీలించారు. బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న రోడ్డు వరదలు వచ్చినప్పుడు మునిగిపోవడంతో రాంనగర్, లంబాడీతండా గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోతున్నది. దీంతో అప్రోచ్ రోడ్డు ఎత్తు పెంచడం, ప్రొటక్షన్ వాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. పనులు కొంతకాలంగా సాగుతున్నాయి. వర్షాకాలం వస్తే మళ్లీ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉండడంతో పనుల్లో వేగం పెంచేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో కలెక్టర్ పనుల పురోగతిని పంచాయతీ రాజ్‌శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 550మీటర్ల పొడవునా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. పనులు వేగంగా చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ ఈఈ అజయ్‌కుమార్, డీఈఈ రవీందర్, ఏఈఈ అశ్విన్, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంఆర్ఐ శ్రీనివాస్, కాంట్రాక్టర్ ఉన్నారు.


సమావేశంలో హెచ్ఎంలు, విద్యాశాఖ అధికారులు


మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

## టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- **వెనుకబడిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించండి**
- **భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**
- **ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష**

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణతపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 3,528 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారని, వార్షిక పరీక్షల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ఏబీసీ క్యాటగిరీల విభజించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లక్ష్య, అభ్యాస దీపిక స్టడీ మెటీరియల్ అందించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం గంట, సాయంత్రం గంట అదనంగా క్లాసులు నిర్వహించాలని, గతంలో మాదిరిగా స్పెషల్ క్లాసుల్లో విద్యార్థులకు స్నాక్స్ అందించాలని అన్నారు. వివిధ కారణాలతో పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి ప్రతి రోజు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్‌లో జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఈవో రాంకుమార్, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు, ఎంఈవోలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి : డీఎంహెచ్‌వో

మహాముత్తారం, డిసెంబర్ 13: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. బుధవారం మహాముత్తారం పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అన్వేషిని, జిల్లా క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భానుకుమార్, స్థానిక వైద్యులు సందీప్, డీపీవో చిరంజీవి, డీడీఎం మధుబాబు పాల్గొన్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మధుసూదన్

## సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13 : గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారిని సీపీఆర్ ద్వారా బతికించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెడ్‌క్రాస్ కో-ఆర్డినేటర్ సంగం రామకృష్ణ అన్నారు. గవర్నర్ తమిళిసై ఆదేశాల మేరకు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపాపల్లి మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు, లెక్చరర్స్‌కు బుధవారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. గుండె పోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తిని మొదట సమాంతర ప్రదేశం పడుకోబెట్టాలని రామకృష్ణ తెలిపారు. మెడికల్ అత్యవసర రెస్పాన్స్ టీంకి సమాచారం ఇవ్వడంతో పాటు వ్యక్తిని కుడి వైపు మోకాళ్లపై కుర్చొబెట్టి శ్వాస, పల్స్‌ను బట్టి గుండెపోటును గుర్తించాలన్నారు. గుండెపోటుకు గురైతే వెంటనే చెస్ట్ కంప్రెషన్స్ మొదలు పెట్టాలని, ప్రతి నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఐదు నుంచి ఆరు సెంటీ మీటర్ల లోతుకు కంప్రెషన్స్ చేయాలన్నారు. ప్రతి కంప్రెషన్స్‌కి ఒకసారి ఐదు నుంచి 10 సెకండ్లు నోటి ద్వారా శ్వాస అందించాలన్నారు. చెస్ట్ కంప్రెషన్స్‌కి అంతరాయం కలుగొద్దని, అందుబాటులో ఉంటే ఏఈడీ మిషన్‌ను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, లెక్చరర్స్ కిరణ్, శేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.


సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న సంగం రామకృష్ణ

## బస్సు దిగుతూ కిందపడి ఒకరి మృతి

ఏటూరునాగారం, డిసెంబర్ 13 : ఆర్టీసీ బస్సు దిగుతూ అదుపు తప్పి కింద పడడంతో ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బుధవారం సాయంత్రం వరంగల్-2 డిపోకు చెందిన బస్సు హనుమకొండకు వెళ్తున్న క్రమంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మాడవి మంగాలు (50) బస్ ఎక్కాడు. కండక్టర్ టికెట్ కోసం అడగగా భద్రాచలం వెళ్లాలని చెప్పడంతో ఇది వెళ్లదనిచెప్పాడు. ఆకులవారిఘనపూర్‌లోని అమ్మ హాస్పిటల్ సమీపంలో బస్సు స్లో చేస్తుండగా మంగాలు దిగుతూ అదుపుతప్పి కిందపడిపోయాడు. తలకు గాయం కావడంతో అంబులెన్స్‌లో సామాజిక వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణప్రసాద్ మృతికి సంబంధిచిన వివరాలు సేకరించి బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆర్టీసీ డీఎం సురేశ్ విచారణ చేపట్టారు.


NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

jobs Apply Now!

★మాస్టర్ ఫుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950
NTW-000

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**CHANGE OF NAME**

I, **JIBY KANDATHINKARA** (Old Name) S/o **THOMAS KANDATHINKARA JOSEPH** # 16-33, KARUNAPURAM, VIDYANIKETHAN JR COLLEGE, PEDDAPENDIALA, HANAMAKONDA, TS. Hence I changed my name as **JIBY THOMAS** (New Name) S/o **THOMAS KANDATHINKARA** for all my future purposes.

**CHANGE OF NAME**

★ I, the undersigned **HOORUNNISA CISHTY BEGUM** (New Name), Previously called **HOORUNNISA CHISHTI BEGUM** (Old Name), R/o H.No. 20-11-155/1, Middile Fort, Khila Warangal, Warangal Dist-506005, T.S. India and solemnly declare.
NTW-000

**బిజినెస్ ఆఫర్**

★డైలీ సేల్స్ ప్రోడక్ట్స్ బిజినెస్ కోసం 2 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేయగలవారు సంప్రదించండి. వారాకి 14 వేలు ఆదాయం ఉంటుంది./శ్రీ విజయలక్ష్మి వెజ్ నాన్-వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రొడక్ట్ జనగాం 8143909459
NTW-0000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565